APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 05-04-2025 | సంపుటి : 15 | సంచిక : 249 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



అమెరికా నుంచి 682 మంది వెనక్కి రాక 2



గ్రూప్-1 నియామకాలకు లైన్‌క్లియర్ 2

# చేతులు కాలాక!

- కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు
- సెక్రటేరియట్‌లో మంత్రుల కమిటీ భేటీ
- సుప్రీం తీర్పు నేపథ్యంలో కార్యాచరణ





**హైదరాబాద్- నీలగిరివార్త :** హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ ,జీహెచ్ఎంసీ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని

మిగతా 2వ పేజీలో...

## ప్రజా సంక్షేమం కన్నా.. రియల్ ఎస్టేట్‌పైనే ముఖ్యమంత్రి దృష్టి

### రేవంత్‌రెడ్డిని మూగజీవాలు కూడా క్షమించవు : హరీశ్‌రావు



**సిద్దిపేట- నీలగిరివార్త :** సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజాసంక్షేమం కంటే.. రియల్‌ఎస్టేట్‌రంగంపైనే అవగాహన ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవాచేశారు. హెచ్‌సీయూ భూములను లాక్కోవాలని చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని మూగజీవాలు కూడా క్షమించవు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ముఖ్య నాయకులతో హరీశ్‌రావు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్దిపేటకు 25 ఏళ్ల గులాబీ జెండా కీర్తి ఉంది.. పార్టీ పెట్టి లక్ష్యం సాధించి.. ఆ లక్ష్యంతో అద్భుతమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిపిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ.. బీఆర్ఎస్ జెండా అని హరీశ్‌రావు పేర్కొన్నారు. నాడు 2001లో సిద్దిపేట కొనాయపల్లి వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం.. సిద్దిపేట ప్రజల ఆశీస్సులు తీసుకోని కేసీఆర్ గులాబీ జెండా ఎగరేశారని గుర్తు చేశారు. సిద్దిపేట వాళ్ళు లేని బహిరంగ సభ లేదు.. ఎక్కడ సభ అయినా.. ఎక్కడ ఎన్నికలు అయిన ఆదిలాబాద్ నుండి అలంపూర్ వరకు సిద్దిపేట నాయకులు పని చేశారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్‌రెడ్డి హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు మూగ జీవాలు కూడా రేవంత్ రెడ్డిని క్షమించవు అన్నారు. రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిందన్నారు. ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట నియోజకవర్గం నుండి 20 వేలకు పైన జన సమీకరణ ఉండాలని, పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సిద్దిపేట కీర్తిని మరోసారి చాటి చెప్పాలన్నారు. విద్యార్థి

మిగతా 2వ పేజీలో...

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

**ఈనెల 23న పోలింగ్..25 ఫలితాలు**



**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతం రావు పేరును ఖరారు చేసింది బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్

మిగతా 2వ పేజీలో...

## తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనపై ప్రభుత్వం దృష్టి

- క్షేత్రస్థాయి పరిశీలనతో పాలసీ రూపొందించాలి
- మేధావులు, అధికారులు, ఎన్జీవోలతో సమీక్ష
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు

మిగతా 2వ పేజీలో...

## జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

- గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..?
- మాజీమంత్రి, బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్



**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను


మిగతా 2వ పేజీలో...



## జింకలపై కుక్కల దాడులు

**హైదరాబాద్- నీలగిరివార్త :** హెచ్‌సీయూ భూముల్లో చెట్లను తొలగించడంతో అందులోని వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుంది. వందలాది జింకలు, వేలాది నెమళ్లకు ఆవాసాలు లేకుండాపోయాయి. దీంతో జింకలు, నెమళ్లపై వీధి కుక్కలు దాడులకు పాల్పడుతున్నాయి. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయ డంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరు గుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయ పడిన

మిగతా 2వ పేజీలో...



## ఏపీ సచివాలయంలో అగ్ని ప్రమాదం

**వెంటనే మంటలను ఆర్పిన సిబ్బంది**

**అమరావతి- నీలగిరివార్త :** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున సెక్రటేరియట్‌లోని రెండో బ్లాక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బ్యాటరీలు ఉంటే ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది. గుర్తించిన ఎస్పీఎఫ్ సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రెండో బ్లాక్‌లోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, హోం మంత్రి అనితల పేషీలు ఉన్నాయి. అయితే ఈ ఘటన ప్రమాద వశాత్తు జరిగిందా లేదా కుట్ర కోణం ఏమైనా ఉందా అనే కోణం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉమ్మడి ఎపిలో ఉన్న దుర్భిక్షం

- కెసిఆర్ పాలనలో సాగునీటికి ధోకా లేదు
- ధాన్యం కొనుగోళ్లు లేక రైతుల అవస్థలు
- మీడియా సమావేశంలో జగదీశ్ రెడ్డి విమర్శలు



**నల్లగొండ- నీలగిరివార్త :** రాష్ట్రంలో 2014 కంటే ముందు ఉన్న దుర్భిక్షం మళ్లీ నెలకొన్నదని, కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కేసీఆర్ పాలనలో వ్యవసాయం స్వర్ణ యుగంలా ఉండేదన్నారు. జిల్లాలో ఎక్కడా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని జగదీశ్‌రెడ్డి అన్నారు. బోనస్ అంశం బోగస్ అయిందన్నారు. బోనస్ ఇవ్వకుండా ప్రభుత్వం మొండి చేయి చూపిందని విమర్శించారు.నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2017 నాటికి నల్లగొండ జిల్లా 40 లక్షల టన్నుల ధాన్యాన్ని అందించినట్లు చెప్పారు. వ్యవసాయం పండుగలా మార్చినట్లు-, అప్పుడు నిత్యం సమీక్షలు పెడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండి అన్నదాతలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సమకూర్చినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ వచ్చిన తర్వాత జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా సమీక్షలు లేవు, ఒరిగింది శూన్యం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నా రన్నారు. కాంగ్రెస్ పాలకులు అన్ని రంగాల్లో విఫలమైనట్లు తెలిపారు. రైతులు అన్ని విషయాల్లో మోసపోయినట్లు- చెప్పారు. ఇప్పటివరకు 30 శాతం కూడా రుణమాఫీ జరుగలేదు. రైతు భరోసా లేదు. ధాన్యం కొనుగోళ్లు లేవు. బోనస్ లేదు. మొత్తంమీద రైతులు అప్పుల పాలైనట్లు చెప్పారు. మంత్రులు కమీషన్లు తింటూ దళారులకు అమ్ముడు పోయినట్లు- దుయ్యబట్టారు. జిల్లాలో ధాన్యానికి మద్దతు ధర రావడం లేదని, తమ పాలనలో మిల్లర్ల వద్ద ఉండి పర్యవేక్షణ చేస్తూ

మిగతా 2వ పేజీలో...



## రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

- రజతోత్సవ సభ ఏర్పాట్లు.. కార్యక్రమాలపై దిశానిర్దేశం

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని..హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ

మిగతా 2వ పేజీలో...

# గ్రూప్-1 నియామకాలకు లైన్‌క్లియర్

**జీవో 29ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ కొట్టివేత**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** గ్రూప్-1 నియామకాలకు లైన్‌క్లీయర్ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిష-న్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగింది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల పరిశీలన చేయనుంది.

# అమెరికా నుంచి 682 మంది వెనక్కి రాక

**పార్లమెంటుకు నివేదించిన కేంద్రమంత్రి**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేప ట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 682 మంది భారతీయులు బహిష్కరణకు గుర-య్యారు. ఈ విషయాన్ని శుక్రవారం భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంట్‌లో వెల్లడించారు. ట్రంప్ ఇప్పటికే అనేక దేశాలకు చెందిన అక్రమ వలసదారుల కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తమ దేశంలోకి వచ్చిన, నివసిస్తోన్న వారిని స్వదేశాలకు పంపిస్తున్నారు. అలా జనవరి నుంచి ఇప్పటి వరకుమనదేశానికి చెందిన వారు 682 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. బహిష్కరణకు గురైన వారిలో చాలామంది చట్టవిరుద్ధంగా అమెరికాలోకి ప్రవేశించడానికి ప్రయత్నించిన వారే కావడం గమనార్హం. వారిని అమెరికా సరిహద్దులోనే అరెస్టు చేసి, వెరిఫికేషన్ తర్వాత భారత్‌కు తిరిగి పంపారు. అయితే దీనివల్ల అక్కడ నుంచి వచ్చే రెమిటెన్స్ పైఎలాంటి ప్రభావం ఉండదని మంత్రి వెల్లడించారు. అక్రమ వలసలకు కారణమవుతోన్న ఏజెంట్లు, మానవ అక్రమ రవాణా సిండికేట్లపై దర్యాప్తులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. డంకీ మార్గాల ద్వారా ఈ వలసలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదకర పరిస్థితుల్లో అంతర్జాతీయ సరిహద్దులు దాటించుకుంటూ చట్టవిరుద్ధంగా ఏజెంట్లు ఓ దేశంలోకి పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# శాంతిభద్రత పరిరక్షణలో రేవంత్‌రెడ్డి విఫలం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్- నీలగిరివార్త :** శాంతి భద్రతలు కాపాడటంలో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ-్వజమెత్తారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత వారం రోజుల్లోనే నలుగురు మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. మేడ్చల్ ఎంఎంటీఎస్ మహిళా బోగిలో ఉన్నప్పటికీ మహిళపై అత్యాచారం జరిగింది. సంగారెడ్డి కందిలో భర్తను కట్టేసి మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ గుడి దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. మార్చి 31న జర్మనీ మహిళపై పహాడీ షరీఫ్‌లో అత్యాచారం జరిగింది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే హోం మంత్రిగా ఉన్నా ఇన్ని అత్యాచారాలు జరగడం ఏందీ? ఘోరమైన ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి వాటిపై కనీసం సమీక్షలు ఎందుకు పెట్టలేదు? రాష్ట్రంలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతుంటే, క్రైమ్ రేట్ పెరుగుతుంటే పోలీసులు మాత్రం తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం) చుట్టూ తిరుగుతున్నరు. బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా సైనికులపై అక్రమ కేసులు పెట్టే పనిలో బిజీగా ఉన్నారు. నిన్న ఒక్కరోజే బీఆర్ఎస్ సోషల్ మీడియాపైన తెలంగాణ పోలీసులు 16 కేసులు నమోదు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# సీతమ్మకు సిరిసిల్ల బంగారు చీర

**సిరిసిల్ల- నీలగిరివార్త :** శ్రీరామ నవమి సందర్భంగా సిరిసిల్లకు చెందిన నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ ప్రత్యేకంగా పట్టు వస్త్రాలను సిద్ధం చేశారు. వీటిని భద్రాద్రి రామయ్యకు సమర్పించనున్నారు. శ్రీరామనవమి కోసం ఏటా ఇలా చీరను నేస్తున్నట్లు వెల్లడించారు. పది రోజుల పాటు శ్రమించి నేసిన ఈ పట్టు చీర కొంగుపై భద్రాద్రి ఆలయ మూల విరాట్‌ను నేశారు. శంఖు, చక్ర నామాలు, హనుమంతుడు, గరుత్మంతుడును చీర బోర్డర్‌పై చూడొచ్చు. 'శ్రీరామ రామ రామేతి'.. శ్లోకం చీరపై 51 సార్లు కనిపిస్తుంది. వన్ గ్రామ్ గోల్డ్ జరీ పట్టు-తో రూపొందించిన ఈ ఏడు గజాల చీర బరువు దాదాపు 800 గ్రాములు. ఏటా సీతారాముల కల్యాణానికి పట్టు-వస్త్రాలు నేసే అవకాశం సిరిసిల్ల నేతన్నలకు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నాని హరిప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు.

# రైలులో బాలికకు వేధింపులు

**హైదరాబాద్- నీలగిరివార్త :** నగరంలో యువతులపై వేధింపులు ఆగటం లేదు. నగరంలో కొన్ని ప్రదేశాలను చూడటానికి వచ్చిన ఓ మైనరు బాలికను ఓ యువకుడు అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు వేధించి.. ఫోన్‌లో చిత్రీకరించాడు. ఈ సంఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిని పట్టుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఒక్కసారిగా యువకుడు అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాలిక తీవ్ర భయాందోళనకు గురైంది. హైదరాబాద్‌లో ఉన్న ప్రముఖ ప్రదేశాలను చూడటానికి ఒడిస్సా నుంచి ఓ కుటుంబం హైదరాబాద్‌కు బయలుదేరింది. రక్సెల్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలులో బాలిక కుటుంబం హైదరాబాద్‌కు పయనమైంది. ఈ క్రమంలో అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో మైనర్ బాలిక ట్రైన్‌లో వాష్ రూమ్‌కు వెళ్లింది. బాలిక ఒంటరిగా వెళ్లడాన్ని చూసిన ఓ వ్యక్తి ఆమెను ఫాలో అయ్యాడు. బాత్రూమ్‌లోనే బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. అంతటి ఆగకుండా తాను చేస్తున్న ఘోరాన్ని, బాలిక దృశ్యా లను తన మొబైల్‌లో రికార్డు చేశాడు. దుండగుడి వేధింపులతో తీవ్ర భయాందోళనకు గురైన బాలిక అక్కడి నుంచి తప్పించుకుని కుటుంబ సభ్యుల వద్దకు వచ్చి జరిగిన ఘోరాన్ని తెలియజేసింది. దీంతో వెంటనే బాలిక తండ్రి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు హైదరా బాద్ నగరంలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తిం చారు. బాధితురాలిని, నిందితుడిని ఓ రహస్య ప్రదేశంలో ఉంచి పోలీసులు విచారిస్తున్నారు. అలాగే బాలికకు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. వాష్‌రూమ్‌లోకి వెళ్లిన వెంటనే దుండగుడు లైంగిక దాడికి దిగడంతో బాలిక ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైంది. హైదరాబాద్ లోని ప్రదేశా లను చూసేందుకు వస్తున్న బాలికపై దుండగులు ఇలాంటి దారుణానికి పాల్పడటం సంచలనంగా మారింది.

# జింకలపై కుక్కల దాడులు


మొదటిపేజీ తరువాయి..

జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివే-యడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్!

- త్వరలోనే పెండింగ్ బిల్లుల విడుదల
- జేఏసీ వినతులపై స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి
- హామీ నిలబెట్టుకుంటారా లేదా? అని ఉద్యోగుల్లో మీమాంస

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**



కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు కదలడం లేదు. బిల్లులు సకాలంలో రాక ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిల్లులతోపాటు డియర్‌నెస్ అలవెన్స్, పీఆర్సీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తదితర కొంత కాలంగా ప్రభుత్వం వద్ద పేరుకుపోయాయి. వాటి కోసం ఉద్యోగులు విన్నవిస్తున్నా ప్రభుత్వంలో చలనం లేదు. తాజాగా ఉప ముఖ్యమంత్రితో సమావేశం కాగా వాటిలో కదలిక వచ్చేట్టు కనిపిస్తోంది. ఆర్థిక మంత్రిగా ఉన్న భట్టి విక్రమార్క పెండింగ్ బిల్లుల విడుదలకు సానుకూలంగా స్పందించారు. దీంతో త్వరలోనే బిల్లులు వస్తాయని ప్రభుత్వఉద్యోగులుఆశలో ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభించే అవకాశం ఉందని ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వీ లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విన్నవించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో లచ్చిరెడ్డితోపాటు డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్ పాక తదితరులతో కూడిన ప్రభుత్వ ఉద్యోగ జేఏసీ బృందం శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసింది. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్ బిల్లులు వివరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో లచ్చిరెడ్డి వివరాలు వెల్లడించారు. ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌తో పాటు రాష్ట్ర స్థాయిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ చేయాలని విన్నవించినట్లు చెప్పారు. ఉద్యోగుల జేఏసీ వినతులపై సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వాటికి త్వరలోనే పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని,త్వరలోనే పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేస్తామని హామీనిచ్చినట్లు లచ్చిరెడ్డి ప్రకటించారు. డిప్యూటీ సీఎం ను కలిసిన వారిలో తదితరులు ఉన్నారు.

**ఉద్యోగుల్లో మీమాంస?**

ఈ బిల్లులు విడుదలయితే ప్రభుత్వ ఉద్యోగులు పెండింగ్‌లో ఉన్న 5 డీఏలతోపాటు పీఆర్సీపై కూడా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. ఇప్పటికే దేశంలో ఎక్కడ లేనట్టు అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగులకు డీఏలు పెండింగ్ తెలంగాణలో ఉన్నాయి. అయితే ఇటీవల రేవంత్ రెడ్డి ఉద్యోగులకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే! అప్పులు పుట్టడంలేదనిసర్దుకోవాలని వ్యాఖ్యానించడంతో తమ ప్రయోజనాలు దక్కుతాయో? లేదోనని ఉద్యోగ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ వాస్తవం అవుతుందో? లేకుంటే కాలయాపన కోసం ఈ ప్రకటన చేశారోనని ప్రభుత్వ ఉద్యోగుల్లో చర్చ జరుగుతోంది.

# రియల్ ఎస్టేట్‌పైనే ముఖ్యమంత్రి దృష్టి

మొదటిపేజీ తరువాయి..

యువత ఆధ్వర్యంలో వెయ్యి మందితో పాదయాత్ర, 100 ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించాలన్నారు. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి పల్లెలో, పట్టణంలో గులాబీ జెండా ఎగరేయాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**పాలనను నిలదీస్తే జైలుకు పంపుతారా..?**

సీఎం రేవంత్ పాలనను నిలదీసే వారిపై అక్రమ కేసులు పెడుతూ జైలుకు పంపిస్తున్నారని.. ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్‌మీడియాపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. హెచ్‌సీయూ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్‌పై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు నేడు నల్లగొండ జిల్లా, మర్తినేని గూడెం మాజీ సర్పంచ్ బండమీది రామును అక్రమంగా పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఇలా ఎంతమందిపై కేసులు పెట్టుకుంటూ వెళ్తారు రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు పెడతారా? ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ఇదేం ఇందిరమ్మ రాజ్యం? అని హరీశ్‌రావు నిలదీశారు. అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మీ బెదిరింపులకు భయపడేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నాం. రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, దివ్యాంగులకు.. ఇలా అన్ని వర్గాల ప్రజలకు మీరు ఇచ్చిన హామీలను అమలు చేయించేదాకా బిఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టదు. ఎక్కడికక్కడ మిమ్మల్ని నిలదీస్తాం. ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ఇప్పటికైనా కక్షసాధింపు పనులు మానుకుని పాలనపై దృష్టిపెట్టాలని హితవుపలికారు.

# చేతులు కాలాక!

మొదటిపేజీ తరువాయి..

హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధవ-ంవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడింకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?" అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు.

# తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనపై ప్రభుత్వం దృష్టి

మొదటిపేజీ తరువాయి..



యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రా-యపడ్డారు. ముఖ్యంగా ప్రాథమిక విద్య స్థాయిలో ఎలాంటి సంస్కరణలు అవసరమన్న అంశంపై చర్చించారు. జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతోపాటు-, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరిగేలా ఈ పాలసీ ఉండాలన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడబోదన్నారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పా-ఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ పలు కీలక సూచనలు చేశారు. విద్యా వ్యవస్థలో 1960 నుంచి చోటు- చేసుకున్న మార్పులు ఏవిధంగా నష్టం కలిగించాయో వివరించారు. బోధన ప్రమాణాలు ఏవిధంగా ఉండాలన్న దానిపై పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు- సీనియర్ నేత కె.కేశవరావు కూడా కొన్ని సూచలను చేశారు. వీటన్నింటినీ క్రోడీకరిస్తూ ఆచరణయోగ్యమైన పాలసీని తయారు చేయాలని సీఎం విద్యాశాఖను ఆదేశించారు.

# వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

- కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ వెల్లడి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును ముందునుంచీ కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. ఇది రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించింది. ఈ క్రమంలో పార్లమెంటులో బిల్లుకు ఆమోదం లభించిన క్రమంలో తాజాగా దీనిపై కాంగ్రెస్ పార్టీ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ బిల్లును తాము సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఇండియా కూటమి అతిత్వరలో వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీం కోర్టులో సవాల్ చేయనుంది. భారత రాజ్యాంగంలోని సూత్రాలు, నిబంధనలపై దాడి చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని మేం ప్రతిఘటిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా సీఏఏ, ఆర్టీఐ, ఎన్నికల నియమాలపై గతంలో అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసిన విషయాన్ని రమేశ్ గుర్తుచేశారు. ప్రస్తుతం అవి విచారణలో ఉన్నాయని తెలిపారు. ఈ బిల్లును అటు సోనియా, రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది మైనార్టీలకు ముఖ్యంగా ముస్లింలకు వ్యతిరేకమైనది వాదించారు. వక్ఫ్ సవరణ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. గురువారం ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. అర్ధరాత్రి దాటే వరకూ దీనిపై విస్తృత చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది.



# మేం చెబితే వింటారా?

- ప్రభుత్వం పట్టించుకోదన్న కామ్రేడ్
- భూముల విషయంపై స్పందించిన సీపీఐ నేత
- అమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకోమన్న నారాయణ
- రాజకీయ మిత్రత్వం వేరు, హెచ్‌సీయు సమస్య వేరు

**బ్యూరో ఛీఫ్- నీలగిరివార్త :**



రాజకీయ మిత్రత్వం వేరు. ప్రభుత్వం తాము చెప్పింది వింటుందా? అని సీపీఐ జాతీయ సహాయ కార్యదర్శి నారాయణ అన్నారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రాజకీయాలు మిత్ర బంధాలు వేరు ప్రస్తుత హెచ్‌సీయూ భూముల సమస్య వేరు అని చెప్పారు. రాజకీయాల్లో ఎవరికి ఎవరు శాశ్వత మిత్రులు కాదు శాశ్వత శత్రువులు కాదని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ హయాంలో హెచ్‌సీయూకు భూములు కేటాయించారని వివరించారు. భూముల ధరలు పెరగడంతో అందరి కన్ను సెంట్రల్ యూనివర్సిటీ భూముల పై పడిందన్నారు.ఆ భూములను కేర్ ఆస్పత్రి యాజమాన్యం అడిగింది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డికి కేర్ ఆస్పత్రి యాజమాన్యం కూడా ఆసుపత్రి కోసం ఇవ్వాలని కోరిందని నారాయణ తెలిపారు. అయితే విద్యావ్యవస్థకే ఆ భూములని వినియోగించాలని అప్పట్లో తాము కోరినట్లు గుర్తు చేశారు. విద్య వ్యవస్థ విస్తృతికి ఈ భూములను ఉపయోగించాలని కోరారు. ప్రభుత్వ భూములు అమ్మ కూడదన్నారు. ప్రభుత్వం హెచ్‌సీయూ భూముల విషయంలో పునరాలోచించాలని, వెంటనే ఈ భూముల జోలికి పోమని ప్రకటించాలని డిమాండ్ చేశారు. భూములు అమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకుంటామా?యూనివర్సిటీ భూములను వ్యాపార వస్తువుగా చూడొద్దని నారాయణ అన్నారు. విద్యార్థులను కొడుతుంటే భూముల అమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకుంటామా? అని అన్నారు. వక్ఫ్ బిల్ పై నారాయణ మాట్లాడుతూ వక్ఫ్ బిల్లుకు ఆమోదం రావడంతో లౌకిక వ్యవస్థకు చీకటి రోజులు వచ్చాయని అన్నారు. రెండు సభలను బుల్డోజ్ చేశారని, రాజ్యాంగానికి ఏం విలువ ఉందని మండిపడ్డారు. పార్లమెంటులో బిల్లు అయినప్పటికీ కూడా బయట మా ఆందోళనలు కొనసాగుతాయని అన్నారు.

# రేపు పీఏసీ సమావేశం

- మీనాక్షి నటరాజన్ రాకతో కాంగ్రెస్‌లో అలర్ట్
- శనివారం టీపీసీసీ మీటింగ్‌కు మీనాక్షి హాజర్

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పర్యటనతో హైదరాబాద్ గాంధీభవన్ లో సందడి పెరిగింది. శనివారం జరిగే టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఆమె పాల్గొంటారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తోపాటుమంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు, టీపీసీసీ రాష్ట్రకమిటీ పాల్గొంటుంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ పటిష్టత, సంస్థాగతంగా పార్టీ కార్యవర్గం ఏర్పాటు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉందని పార్టీవర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పర్యటనతో హైదరాబాద్ గాంధీభవన్ లో సందడి పెరిగింది. శనివారం జరిగే టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఆమె పాల్గొంటారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు, టీపీసీసీ రాష్ట్రకమిటీ పాల్గొంటుంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ పటిష్టత, సంస్థాగతంగా పార్టీ కార్యవర్గం ఏర్పాటు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉందని పార్టీవర్గాలు తెలిపాయి.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

మొదటిపేజీ తరువాయి..

విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. గౌతంరావు నామినేషన్ దాఖలు చేయదనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది.

# ఉమ్మడి ఎపిలో ఉన్న దుర్భిక్షం

మొదటిపేజీ తరువాయి..

మద్దతు ధర అందించినట్లు వెల్లడించారు. ఇప్పుడు మిల్లర్లు, దళారుల వద్ద కమీషన్లు తింటూ మంత్రులు రైతులను నట్టేట ముంచుతున్నట్లు తెలిపారు. నల్లగొండలో ఓ మంత్రికి సోయి లేదని, ఎప్పుడు మైకంలో ఉంటాడని, రైతులంటే లెక్కలేదని, కమీషన్ల దందాలో నిమగ్నమైనట్లు-తెలిపారు. ఎవ్వరు ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టి భయపెడుతున్నారని, తాము కేసులకు భయపడే వాళ్లం కాదన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా గాల్లో హెలికాప్టర్లలో తిరుగుతూ ఎంజాయ్ చేస్తున్నట్లు చెప్పారు.అధికారులు కూడా కాంగ్రెస్ కార్యకర్తల్లాగా మాట్లాడుతున్నారని, జిల్లా కలెక్టర్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, అంతేగానీ కాంగ్రెస్ కార్యకర్తలాగా మాట్లాడొద్దని హితవు పలికారు. పోలీసులు కూడా అతి చేయొద్దని, చట్టం ప్రకారం నడుచుకోవాలన్నారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోమని హెచ్చరించారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు.

# రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఎంగడుతూ..ప్రజలకు అండగా ఉండాలని బీఆర్ఎస్ నేతలకు అధినేత కేసీఆర్ తెలిపినట్టు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది.

# జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

మొదటిపేజీ తరువాయి..

నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికిపాల్పడ్డాయి.కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది.ఇక చాలా జింకలు జనావాసా ల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అంది స్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయ డంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 5-4-2025





## రోబోలు ఉపయోగపడుతున్నాయి

డాక్టర్ ఎండి అసీం ఇక్బాల్



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

పారిశ్రామిక రంగంలో రోబోలు విస్తృతంగా ఉపయోగపడుతున్నాయని డాక్టర్ ఎండి అసీం ఇక్బాల్ అన్నారు. నగరంలోని ఒయాసిస్ పబ్లిక్ స్కూల్లో శుక్రవారం అన్యువల్ రోబోటిక్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎండి అసీం ఇక్బాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవులు చేసేందుకు సాధ్యం కానీ పనులలో అనగా బాగా అపరిశుభ్రమైన, ప్రమాదకరమైన మొండి పనులు చేసేందుకు వీటిని ఉపయోగిస్తున్నారు ఉత్పాదక శాస్త్ర చికిత్స ఆయుధ తయారీ ప్రయోగశాల పరిశోధనలు వినియోగదారులు పారిశ్రామికవేత్తలను భారీ స్థాయిలో తయారుచేసే కార్యకలాపాలకు రోబోలను విస్తృతంగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ జెఎస్ పరంజ్యోతి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ పారిశ్రామిక రోబోలు ఉపయోగంలో ఉన్నాయన్నారు. జపాన్ తన ఉత్పాదకరంగంలో ఎక్కువ రోబోలు ఉపయోగిస్తున్న దేశంగా గుర్తింపు పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నేతలు



**ముదిగొండ, నీలగిరి వార్త ఏప్రిల్ 4:**

ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని, పేదల భద్రత కోసం ఉచిత సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. సన్నరకం వరి పండించిన రైతులకు రూ. 500 బోనస్ అందజేస్తున్నట్లు వెల్లడించారు. రైతులు దళారులకు వడ్లు అమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే అమ్మాలని సూచించారు. కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరతో పాటు భద్రత కూడా కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, మాజీ యంపిటిసి భిచ్చాల భిక్షం, ఎల్లయ్య, అన్వేష్, పుల్లారెడ్డి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం రామాలయాన్ని సందర్శించిన తహశీల్దార్ సునీతా ఎలిజబెత్



**ముదిగొండ, నీలగిరి వార్త ఏప్రిల్ 4.**

ముదిగొండ మండల పరిధిలోని ముత్తారం గ్రామంలో ఉన్న శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయాన్ని ముదిగొండ తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ సందర్శించారు. రాబోయే శ్రీరామ కల్యాణోత్సవం నేపథ్యంలో ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను పరిశీలించిన తహశీల్దార్, నిర్వహణలో మరింత శుభ్రత, భద్రత పరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ కమిటీకి సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భనలో ఆలయ పాలక మండలి చైర్మన్ తుళ్ళూరు జీవన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మల్లెల అజయ్, కాకి వీరభద్రం, చెన్ను అంబయ్య తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా పాలనలో పేదలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవం



**దేవరకొండ నీలగిరి వార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం కార్యక్రమంను దేవరకొండ శాసనసభ్యులు, నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు నేడు దేవరకొండ పట్టణంలో 3వార్డు 4వార్డ్ 17వార్డ్ 19వార్డ్ లో సన్నబియ్యంలి పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ యూనుస్ .మాజీ కౌన్సిలర్ తాళ్ల శ్రీధర్ గౌడ్ .మాజీ కౌన్సిలర%తీ% చిత్రం ప్రదీప్ .మాజీ .కౌన్సిలర్ ఎండి రైస్ మొహమ్మద్ ఉమెర్ ఖాసీం , వార్డు సభ్యులు తదితరులు విచ్చేసి లబ్ధి దారులకు సన్నబియం అందించటం జరిగింది. అలాగే వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం పేదలకు వరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహల్లో పనిచేసే అవుట్ సోర్సింగ్ సిబ్బందికి మే నెలలో పని కల్పించి ఆదుకోవాలి పాణ్యం వేణు





**మార్కాపురం, ఏప్రిల్ 4,నీలగిరి వార్త:**

రాష్ట్రం లోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహల్లో పనిచేసే ఔట్సోర్సింగ్ సిబ్బందికి మే మాసంలో (వేసవి సెలవుల్లో ) పని కల్పించి వారు ఉపాధి కోల్పోకుండా వారి కుటుంబాలను ఆదుకోవాలని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు పాణ్యం వేణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ జెడి లక్ష్మీ సుధ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 జిల్లాలలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహముల యందు సుమారు 2000 మందికి పైగా ఔట్సోర్సింగ్ పద్ధతిన వంట మనిషి, సహాయకులు, కాపలాదార్లుగా వారి కుటుంబ పోషణలో ఉపాధిగా ఏళ్ల తరబడి హాస్టల్లో అతి తక్కువ జీతానికి చిత్తశుద్ధితో నమ్మకంగా పనిచేస్తున్నారు. వీరు హాస్టల్ ప్రారంభం నుండి అనగా జూన్ 12 వ తేదీ నుండి మరల హాస్టల్ ముగిసే వరకు అనగా ఏప్రిల్ 23 దాకా పనిచేయడం జరుగుతుంది. తదుపరి ప్రతి సంవత్సరం వీరి సేవలు మే మాసంలో అనగా వేసవి సెలవులు నిలిపివేయడం జరుగుతుంది. దీనివలన 2000 మంది ప్రతి సంవత్సరం మే నెలలో ఉపాధి కోల్పోతున్నారు. వీరందరూ హాస్టల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాన్ని నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటున్నారు. వీరికి మరొక ఆదాయ అనరులు అంటూ ఏమీయును లేవు సెలవు దినములలో అతి కష్టం పై వారికుటుంబాలనుపోషించుకుంటున్నారు. వేసవి సెలవుల్లో వారి సేవలు నిలిపివేయడంతో జీవనాధారం కోల్పోతున్నారు. మే నెలలో వారి సేవలు నిలిపివేయడం వలన వారి ఇంటి అద్దెలు, ఎలక్ట్రిసిటీ బిల్లులు, రోజువారి ఖర్చులు, చిన్నచిన్న ఈఎంఐలు వంటివి అప్పులు చేసి మరి కుటుంబాలను పోషించుకోవాల్సి వస్తుందన్నారు. మన రాష్ట్రంలోని మరొక సంక్షేమ శాఖ అయిన బీసీ వెల్ఫేర్ వసతి గృహాల్లో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి సంవత్సరం మే మాసంలో అనగా వేసవి సెలవుల్లో కూడా వారి సేవలను కొనసాగిస్తూ వారికి ఉపాధి కల్పిస్తున్నారు. కావున మా వినతిని మానవతా దృక్పథంతో పరిశీలించి రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల యందు పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి కూడా బీసీ సంక్షేమ శాఖ హాస్టల్లో మాదిరిగా ఈ సంవత్సరం వేసవి సెలవులు అనగా మే మాసంలో కూడా విధులు కేటాయించి న్యాయం చేయాలని కోరుతున్నారు. కలిసినవారిలో రాష్ట్ర కార్యదర్శి అల్లం సురేష్ బాబు, ట్రెజరర్ పి బి బాలసుబ్రమణ్యం, సంఘ సభ్యులు ఉన్నారు.

## ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



**రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి.**

**వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి అభినందనలు.**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశలవారీగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీపరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగావకాశాల కల్పన కు మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళా ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే లు, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్ష తో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళుతున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహించేందుకు తోడ్పడ్డారని తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 50 కి పైగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీని దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో నెలకొల్పిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని, మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని భావనతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చినట్లయితే తద్వారా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. హైదరాబాదులో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ముందుకెళుతుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమంది కి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేం దుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు కానున్న. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ని పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. గ్రూప్ 1 పరీక్షలను తమ ప్రభుత్వం త్వరలోనే గ్రూప్ 1 అధికారులు బాధ్యతలను చేపట్టనున్నారని పేర్కొన్నారు. వివిధ గ్రూప్స్ పరీక్షల నిర్వహించి 57వేల మందికి ఉద్యోగాలను కల్పించినట్లు చెప్పారు మెగా జాబ్ మేళా నిర్వహించి వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలను కల్పించే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మెగా జాబ్ మేళా కు పెద్ద ఎత్తున హాజరైన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల ను కల్పించాలనే సంకల్పంతో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు లోను ఉద్యోగ, ఉపాధి అవకాశాల ను కల్పిస్తామన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేవిధంగా కృషి చేస్తామన్నారు. రాబోయే నాలుగేళ్ల లోనూ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగ అవకాశాల కల్పన అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మెగా జాబ్ మేళా లో వివిధ కంపెనీలు ఐదు వేలకు పైగా ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ భూపాలపల్లి లోను ఈ నెల 26వ తేదీన మెగా జాబ్ మేళా ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళా లో పాల్గొన్న వివిధ కంపెనీలు అర్హతలను బట్టి ఇంటర్వ్యూలలో ఆఫర్ లెటర్లను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద తదితరుల చేతుల మీదుగా ఎంపికైన అభ్యర్థులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఐనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, డీఎఫ్ వో అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.



## విద్యుత్ పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను 40 రోజులలో పూర్తి చేస్తాం

**సమస్యలు ఏవైనా అధికారుల దృష్టికి తీసుకురండి**

**సిజిఆర్ఎఫ్ రూరల్ హైదరాబాద్ చైర్పర్సన్ పి. నాగేశ్వరరావు**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: ఏప్రిల్ 04:

మెదక్ జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యుత్ డివిజనల్ కార్యాలయం వద్ద విద్యుత్ పరిష్కార వేదికను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సి జి ఆర్ ఎఫ్. హైదరాబాద్ రూరల్ చైర్ పర్సన్ పి.నాగేశ్వరరావు, ఇండిపెండెంట్ మెంబర్ వెంకట్,జిల్లా ఎస్ ఈ,శంకర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తామని,విద్యుత్ సమస్యలు ఏవైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యుత్ వినియోగదారులను సిజిఆర్ఎఫ్ చైర్పర్సన్ నాగేశ్వరరావు తెలిపారు.

శుక్రవారం నాడు మెదక్ పట్టణంలోని విద్యుత్ ఎస్సీ కార్యాలయంలోని ఏర్పాటు చేసిన వినియోగదారుల పరిష్కార వేదికలో సిజేఆర్ఎఫ్ చైర్ పర్సన్ పి. నాగేశ్వరరావు జిల్లా నుండి వచ్చిన ఫిర్యాదారులతో మాట్లాడి ఆయన సమాధానం ఇచ్చారు.విద్యుత్ వినియోగ దారులు కరెంటు సమస్యల గురించి అధికారులకు తెలుపాలని,విద్యుత్ సరఫరాలో తరచుగా వచ్చే అంతరాయాలను గమనించా లని,విద్యుత్ హెచ్చుతగ్గులు వంటి సమస్యలను,మీటర్ సమస్యలు,బిల్లుల లోపాలను అలాగే కొత్త సర్వీసు కనెక్షన్లు ఇచ్చుటకు నిరాకరణ లేకుండా జాప్యము చేయకుండా, యాజమాన్య బదిలీ సర్వీసు లో మార్పులు విద్యుత్ సరఫరా పునరుద్ధీకరణ, విద్యుత్ సరఫరాకు నిరంతర సమస్యల కొరకు పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించా మని తెలిపారు.ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే డివిజన్ వారిగా అధికారులకు తెలియ జేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను 40 రోజులలోపు పరిష్కారం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో వినియోగదారులు రావడంతో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండిపెండెంట్ కమిటీ మెంబర్ వెంకట్(ఎన్ కే కే),ఎస్ ఈ,శంకర్,డి ఈ టెక్నికల్ శ్రీనివాస్,మెదక్ డి. ఈ.చాంద్ బాషా,తూప్రాన్ డి ఈ.గరుత్మంతరాజు,మెదక్ ఏడి. మోహన్ బాబు,పట్టణ ఏ ఈ నవీన్,హవేలి ఘనపూర్ మండల ఏఈ తోపాటు జిల్లాలోని 21 మండలాల ఏ ఈ లు,అధికారులు సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వస్రం తండాలో మిషన్ భగీరథ పైప్ లైన్ ఏర్పాటు



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సువెన్ ఫార్మా వారి సహకారంతో సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వ వార్డు వస్రంతండ నందు ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నూతన పైప్ లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ డిఇ సత్యారావు మరయు సువెన్ ఫార్మా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ సత్య రావు మాట్లాడుతూ వేసవిలో కంపెనీ వారు తండావాసులకు నీటి సమస్యలు రాకుండా నూతన పైపులైన్ ఏర్పాటు చేయించడం అభినందనీయమని కొనియాడారు. నీటిని వృధా చేయకుండా సద్వినియోగ పరుచుకోవాలని తెలిపినారు. సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ మంచినీరు, విద్యా ఆరోగ్యం, అభివృద్ధి విషయాల్లో మా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సువెన్ ఫార్మా హె ఆర్ వెంకటరమణ , సైదులు, జీవన్ , బానోతు కృష్ణ, మరియు తండా పెద్దలు ధరావత్ సైదా నాయక్ , చక్రు నాయక్, శివరాం, సేవ్యా నాయక్ , తారాసింగ్, రమేష్, అశోక్, నగేష్,తరుణ్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో ఓ రైతు ఆత్మహత్యా యత్నం..

**మునగాల మండలం లో నకిలీ విత్తనాల కలకలం..**

**పోలీసులు, వ్యవసాయ శాఖ నిఘాను దాటేస్తున్న దళారులు..**




మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 4

సీజన్ కు ముందే జిల్లా పోలీస్ యంత్రాంగం తో పాటు వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం నిఘా పెట్టినప్పటికీ నకిలీ విత్తనాలు,నకిలీ ఎరువులు, నకిలీ పురుగు మందులు యథేచ్ఛగా మునగాల మండల కేంద్రంలో వ్యవసాయవిత్తనాల దుకాణం నిర్వాహకులు నాసిరకం విత్తనాలు అమ్మకం తో శివ కృష్ణ అనే రైతు రూ.2 లక్షల విత్తనాలు ఓ దుకాణంలో కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోయిన ఘటన మండలంలో శుక్రవారం జరిగింది. దుకాణం యజమాని డబ్బుల కోసం రైతులను వేధించటము తో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతు ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. అంతేకాకుండా రైతు బ్యాంకు ఖాతాలో రూ.2 లక్షలు సంతకం ఫోర్జరీ చేసి విత్ డ్రా చేశారని రైతు వివరించారు. విషయం తెలుసుకున్న మునగాల స్టేషన్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని హుటా హుటీనా రైతును హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంగరంగ వైభవంగాశ్రీ కాల బేతాళ స్వామి జాతర పండుగ

**ఆలయ వ్యవస్థాపక పూజారులు మంగయ్య గారి అరుణశ్రీ కుటుంబీకులు**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఏప్రిల్ 04:

మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలంలోని దేవుని కుచన్ పల్లి గ్రామంలో శ్రీ కాల బేతాళ స్వామి ఆలయ అర్చకులు మంగయ్య గారి కరుణ శ్రీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలను ఘనంగా జరిపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల కొంగు బంగారంగా శ్రీ కాల భేతాళ స్వామి దేవస్థానం ఉగాది పర్వదినం పురస్కరించుకొని స్వామివారి ఆలయంలో జాతర ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా జరిగాయన్నారు.అలాగే ఎడ్లబండ్ల ఊరేగింపు భక్తి కార్యక్రమాలు ఘనంగా జరిగాయని వారు తెలిపారు. అలాగే దేవుని కుచన్ పల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కాల బేతాళ స్వామి జాతర అంగరంగ వైభవంగా జరిగిందని ఆలయ వ్యవస్థాపక పూజారుల ఆధ్వర్యంలో ఉగాది రోజున స్వామివారికి ప్రత్యేక అలంకరణ సోమవారం రోజున ప్రత్యేక పూజలు మంగళవారం రోజు ఎద్దుల బండ్లు ఊరేగింపు బుధవారం రోజు బండి శీల కార్యక్రమం గురువారం రోజు రథోత్సవం పూజా కార్యక్రమాలు అశేష జనవాహిని భక్తుల మధ్య రథోత్సవం అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయని మంగయ్య గారి అరుణశ్రీ కుటుంబీకులు మీడియాతో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాల నుండి మా ఇంటి వెలవేలుపు శ్రీ కాల బేతాళ స్వామి అని తెలిపారు.స్వామివారి దర్శనానికి కర్ణాటక, మహారాష్ట్ర తెలంగాణ లోని నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ బాన్సువాడ, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుండి మ్రొక్కులు తీర్చు కొనుటకు స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారని వారు తెలిపారు.శ్రీ కాల బేతాళ స్వామి ఆలయ అభివృద్ధికి తోడ్పడి వారికి తోచినంత సహకరించాలని వారు దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తోచినంతపూర్తి సహాయంగా ఆలయ అభివృద్ధి కోసం సహకరించాలని వారు కోరారు.సహకరించిన దాతల పేర్లు ఆలయం వద్ద పలక పై పేర్లు వ్రాయబడతాయని వారు తెలిపారు.గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజాప్రతినిధుల సహకారంతో జాతర విజయ వంతంగా జరిగిందని మంగయ్య గారి కరుణ శ్రీ కుటుంబీకులు ఆలయానికి వచ్చిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను 40 రోజులలో పూర్తి చేస్తాం





**సమస్యలు ఏవైనా అధికారుల దృష్టికి తీసుకురండి**

**సిజేఆర్ఎఫ్ రూరల్ హైదరాబాద్ చైర్పర్సన్ పి. నాగేశ్వరరావు**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: ఏప్రిల్ 04:

మెదక్ జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యుత్ డివిజనల్ కార్యాలయం వద్ద విద్యుత్ పరిష్కార వేదికను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సి జి ఆర్ ఎఫ్. హైదరాబాద్ రూరల్ చైర్ పర్సన్ పి.నాగేశ్వరరావు, ఇండిపెండెంట్ మెంబర్ వెంకట్,జిల్లా ఎస్ ఈ,శంకర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తామని,విద్యుత్ సమస్యలు ఏవైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యుత్ వినియోగదారులను సిజిఆర్ఎఫ్ చైర్పర్సన్ నాగేశ్వరరావు తెలిపారు.

శుక్రవారం నాడు మెదక్ పట్టణంలోని విద్యుత్ ఎస్సీ కార్యాలయంలోని ఏర్పాటు చేసిన వినియోగదారుల పరిష్కార వేదికలో సిజేఆర్ఎఫ్ చైర్ పర్సన్ పి. నాగేశ్వరరావు జిల్లా నుండి వచ్చిన ఫిర్యాదారులతో మాట్లాడి ఆయన సమాధానం ఇచ్చారు. విద్యుత్ వినియోగ దారులు కరెంటు సమస్యల గురించి అధికారులకు తెలుపాలని,విద్యుత్ సరఫరాలో తరచుగా వచ్చే అంతరాయాలను గమనించా లని,విద్యుత్ హెచ్చుతగ్గులు వంటి సమస్యలను,మీటర్ సమస్యలు,బిల్లుల లోపాలను అలాగే కొత్త సర్వీసు కనెక్షన్లు ఇచ్చుటకు నిరాకరణ లేకుండా జాప్యము చేయకుండా, యాజమాన్య బదిలీ సర్వీసులో మార్పులు విద్యుత్ సరఫరా పునరుద్ధీకరణ, విద్యుత్ సరఫరాకు నిరంతర సమస్యల కొరకు పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించా మని తెలిపారు.ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే డివిజన్ వారిగా అధికారులకు తెలియ జేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను 40 రోజులలోపు పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో వినియోగదారులు రావడంతో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండిపెండెంట్ కమిటీ మెంబర్ వెంకట్(ఎన్ కే కే),ఎస్ ఈ,శంకర్,డి ఈ టెక్నికల్ శ్రీనివాస్,మెదక్ డి. ఈ.చాంద్ బాషా,తూప్రాన్ డి ఈ.గరుత్మంతరాజు,మెదక్ ఏడి. మోహన్ బాబు,పట్టణ ఏ ఈ నవీన్,హవేలి ఘనపూర్ మండల ఏఈ తోపాటు జిల్లాలోని 21 మండలాల ఏ ఈ లు,అధికారులు సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్పీ సీఈఓ విద్యులత అకస్మాత్తు తనిఖీ

**. అంగన్వాడి సెంటర్, హై స్కూల్ లో మిడ్ డే మీల్స్, గ్రామపంచాయతీ నర్సరీని తనిఖీ**

**. ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూస్తున్న గ్రామ పంప్ డ్రైవర్స్ పనితీరుకు అభినందనలు తెలిపారు**





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని ఎల్కతుర్తి ఒకటోవ అంగన్వాడి కేంద్రము జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రామపంచాయతీ నర్సరీని శుక్రవారం రోజున ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన హనుమకొండ జిల్లా పరిషత్ సీఈవో ఎం.విద్యులత అంగన్వాడి కేంద్రంలో రోజువారీగా గర్భిణీ స్త్రీలకు పిల్లలకు ఇచ్చేటి పౌష్టిక ఆహారం మెనూను రోజు వారి రిజిస్టర్ లను తనిఖీ చేసి అంగన్వాడి కేంద్రానికి నూతనంగా వచ్చే పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం (మిడ్ డే మీల్స్)నాణ్యత సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకొని వారికి అందించే ఆహారాన్ని పరిశీలన చేశారు అనంతరం ఎల్కతుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని (ఈజీఎస్) పనిలో పెంచుతున్న మొక్కలను వాటి యొక్క ఎదుగుదల రోజువారి నర్సరిలో జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు ఓ.హెచ్.ఆర్.ఎస్ ట్యాంకులను తనిఖీ చేసి గ్రామ ప్రజలకు వాటర్ సప్లై గురించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోజువారీగా ప్రజలకు అందిస్తున్న నీటి సౌకర్యార్థంగా గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది పంపు డ్రైవర్ వారు చేస్తున్న పని విధానాన్ని చూసి వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామం స్పెషల్ ఆఫీసర్ (ఎంపీడీవో) విజయ్ కుమార్ గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ అంగన్వాడి టీచర్ విజయ టెక్నికల్ అసిస్టెంట్ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో వైభవంగా రాములోరి కల్యాణం నిర్వహించాలి

**అలయ ఉద్యోగుల సమావేశంలో అదేశించిన ఈఓ కె వినోద్**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం వేములవాడ రాజన్న ఆలయంలో శ్రీరామనవరాత్రోత్సవముల సందర్భంగా తేదీ 06.4.2025 రోజున శ్రీ సీతారాముల దివ్య కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించుటకు ఈరోజు ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ యందు ఆలయ ఈఓ కె వినోద్ ఆధ్వర్యంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి రోజున రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ ఉద్యోగుల కు సూచించారు ఈ నేపథ్యంలో ఆలయ ఈవో కె వినోద్ మాట్లాడుతూ వచ్చు భక్తులకు మంచినీటి సరఫరా మరియు క్యూ లైన్ లో ఏర్పాటు పారిశుద్ధ్యపు పనులు తాత్కాలిక మరుగుదొడ్లు కళ్యాణ వేదిక లాంటి ఏర్పాట్లు పూర్తిచేయాలి అని తెలియజేశారు సిబ్బంది కి కేటాయించిన విధులను విజయవంతంగా నిర్వహించాలని కోరారు ఈ సందర్భంగా తేది: 06-04-2025 ఆదివారము రోజున ఉదయము గం.11.55 ని.లనుండి శ్రీ సీతారామచంద్రస్వామి వారల దివ్య కళ్యాణోత్సవము భక్తోత్సవము తదుపరి పూర్ణాహుతిమరియు సాయంత్రము రథోత్సవము జరుగును. రాత్రి డోలోత్సవము వసంతోత్సవముతో కార్యక్రమం ముగుస్తుందని తెలియజేసారు.ఈ సమావేశంలో ఆలయ ఈఈ డిఈలు ఏఈఓ లు పర్యవేక్షకులు ఎస్పీఎఫ్ ఏ ఎస్ ఐ సీనియర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం సీతారాముల కల్యాణ మహోత్సవం

**కోదండ రామాలయం చైర్మన్ బండ నరేందర్**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: ఏప్రిల్ 04:



మెదక్ పట్టణంలోని చిల్డ్రన్ పార్క్ ప్రక్కన గల కోదండ రామాలయం ఆలయంలో శ్రీ రాములవారి కళ్యాణోత్సవం ఘనంగా జరుపబడుతుందని ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్త కోటి భక్తులకు శ్రీరాముడు ఆరాధ్యదైవం శ్రీ రామ నవమి వచ్చింది అంటే మెదక్ పట్టణ ములోని శ్రీ కోదండ రామాల యం విద్యుత్ కాంతులతో ధగధగా మెరిసిపోతోందని అన్నారు.శ్రీ సీతరాముల కళ్యాణోత్సవం తిలకించడానికి అశేష జన వాహిని తండోప తండాలుగా వస్తుంటారన్నా రు.శ్రీ కోదండ రామాలయం అధ్యక్షుడు బండ నరేందర్ ఆలయ కమిటీ సభ్యులు నిర్విరామంగా పనులు పూర్తి చేస్తున్నారు.వివాహ మహోత్సవానికి ఎమ్మెల్యే రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ మంచు నగేష్,మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపు నూరి చంద్రపాల్,మాజీ వైస్ ఛైర్మన్ మల్లి కార్జున్ గౌడ్, ప్రజాప్రతినిధులు,అధికారులు పరిసర ప్రాంతాల భక్తులు హాజరువుతున్నట్లు అధిక సంఖ్యలో రావాలని ఒక్క ప్రకటనలో తెలిపారు.శ్రీ సీతారాముల కల్యాణం తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. సోమవారం రోజున రథోత్సవం శుబోయాత్ర భక్తి కార్యక్రమలు ఉంటాయని చెప్పారు.నిత్యాన్నదానం వుంటుదన్నారు.

## రాజన్న ను దర్శించుకున్న అనంతపురం శృంగేరి విరూపాక్ష మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యా నృసింహ భారతి స్వామి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న స్వామి వారిని దర్శించుకున్న అనంతరం పీఠాధిపతికి స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు పాదపూజ చేసి ఆశీర్వచనం పొందారు ఈ కార్యక్రమంలో ఏఈఓ లు బ్రహ్మన్న గారి శ్రీనివాస్ పిఆర్ఓ జి అశోక్ కుమార్ పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు ఇతర ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే




నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

చాల సంవత్సరాల నుండి ఉన్న సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కు వెలుట్ల సంతోష్ కుమార్ గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఎల్లారెడ్డి మండలం లోని వెల్లుట్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం పై నుండి భవనానికి తాకుతూ విద్యుత్ తీగలు వెళుతున్నాయి. ఈ విషయం పై స్థానిక కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి విద్యుత్ అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు పాఠశాల భవనానికి తాకుతూ వెళ్తున్న విద్యుత్ తీగలకు ప్రత్యేక స్తంభాన్ని ఏర్పాటు చేసి, భవనానికి తీగలు తాగకుండా సమస్యను పరిష్కరించారు. చాలా రోజుల నుండి ఉన్న సమస్యను ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో సమస్య పరిష్కారమైనందున గ్రామస్తులు ఎమ్మెల్యే మదన్మోహన్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అండ : ఎమ్మెల్యే



బిక్కనూర్ ఏప్రిల్ 04 (నీలగిరి వార్త)

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సూచించారు. శుక్రవారం బిక్కనూర్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. "ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం.లబ్ధిదారులతో పాటు స్థానిక నాయ కులు, అధికారులు, పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని స్థానికులు ప్రశంసించారు.

## సోమాజిగూడ ప్రెస్ క్లబ్ "బీపీ మండల్ అవార్డు పోస్టర్ ఆవిష్కరణ '



శేరిలింగంపల్లి . నీలగిరి వార్త

" బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ , బీపీ మండల్ అవార్డ్స్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఓబీసీలు భారతదేశంలో 27% విద్యా, ఉద్యోగ కేంద్ర ప్రభుత్వ ప్రవేట్ రంగాలలో రిజర్వేషన్లను తీసుకొచ్చినటువంటి బీసీల ఆరాధ్య దైవం అని కొనియాడారు. ఈ కార్యక్రమలో నిర్వహిస్తున్న యాదవ రాజ్యాధికార సాధన సమితి సభ్యులను బేరి రామచంద్ర యాదవ్ని, వై ఆర్ ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ని అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో... బీసీ జర్నలిస్టుల ఫోరం మేకల కృష్ణ, జవహర్ నగర్ కార్పొరేటర్ మేకల లలిత యాదవ్, బిసి సంఘాల జేఏసీ అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, యూనిటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు సాలూరి రామకృష్ణ, బహుజనసేవ రాష్ట్ర అధ్యక్షులు వాసుకి యాదవ్, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి జలనరేందర్నేత, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ వివిధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషకరం

" నవాబు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మీనపల్లి శివప్రసాద్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ (కొత్త సంవత్సరం) పురస్కరించుకొని ప్రతిష్టాత్మకంగా పేదల కోసం ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ పథకం హర్షనీయమని అన్నారు ఈరోజు నవాబుపేట్ మండలములోని ఎత్రాజ్ పల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల ఉపాధ్యక్షులు మీనపల్లి శివప్రసాద్ ప్రారంభిస్తూ! సంతోషం హర్షం వ్యక్తం చేశారు. ఉగాది నుంచి ప్రతి రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈ మేరకు మండలం గ్రామాల్లోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యాన్ని ఆహార భద్రత కార్డుదారులకు పంపిణీ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా తల్లులు గ్రామస్తులు రేషన్ డీలర్ సుక్కమొల్ల గోపాల్ రెడ్డి దర్శన్ బుచ్చయ్య గోపాల్ నర్సింలు పర్మ రెడ్డి అనసూయ భారతమ్మ ఇట్లు మీనపల్లి శివప్రసాద్ నవబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు.

## ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



తాండూరు /నీలగిరి వార్త ప్రతినిధి :

ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట, లగచర్ల కు సంబంధించిన స్వంత పట్టా భూములు కలిగిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తహశీల్దార్ కిషన్ లతో కలిసి రైతులకు నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే దఫాలో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు. భూములు కోల్పోయిన రైతులందరికీ ఎకరాకు 150 గజాల చొప్పున ఇంటి స్థలం, అర్హత మేరకు ఇంటికి ఒక ఉద్యోగం, ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎకరంలోపు ఎంత తక్కువ భూమి కలిగి ఉన్నప్పటికీ 75 గజాల ఇంటి స్థలానికి కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దుద్యాల మండలం, హకీంపేట, లగచర్లలో 25 మంది రైతులు 31.08 ఎకరాల భూమిని బహుళార్ధసాధక పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద 6.20 కోట్ల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రెవిన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూములు..అమ్మలా...... అమ్మితే గానీ పాలన సాగదా..?

### గత పాలకులు అప్పనంగా బలిసిన వారికి సమర్పించుకున్న భూములు ఎన్ని..



కూకట్ పల్లి ఏప్రిల్ 4 నీలగిరి వార్త

గతం లో దయార్ద్రహృదయులు విద్యాభిమానులు వేల ఎకరాల భూములను విద్యా సంస్థ లకు యిచ్చి భావితరాల విద్యార్థుల కోసం తమ విద్యాభివృద్ధి కి విద్యకు గల ప్రాధాన్యతను చాటారు.అందులో భాగంగానే ప్రపంచ వ్యాప్తంగా గొప్ప పేరున్న ఉస్మానియా యూనివర్సిటీ కి కూడా వేల ఎకరాలు చేకూర్చిన గత పాలకులు.కాగా కొందరు అవినీతి అక్రమార్జనకు అలవాటు పడిన ప్రజా ప్రతినిధులు ఉస్మానియా యూనివర్సిటీ కి చెందిన మూడొంతుల భూమిని దానినుండి విడదీసి ఆక్రమణలకు పాల్పడ్డారు.అదే విధంగా తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటు కాగానే నాటి పాలకులు అభివృద్ధి పథకం లో బాగం అంటూ హైదరాబాద్ కేంద్ర విద్యాలయం భూముల పై కన్నేసి పక్కనే ఉన్న నర్సింగీ గ్రామ శివారు ప్రాంతంలో విలువైన ప్రకృతి పర్యావరణ ప్రయోజనాలు అందుబాటులో ఉండి జీవవైరుధ్యానికి నెలవుగా భూముల అన్యాక్రాంతానికి ప్రభుత్వ పరంగా పావులు కదిపారు.2 వేల పై చిలుకు ఉన్న హైదరాబాద్ కేంద్ర యూనివర్సిటీ అత్యంత విలువైన అందరికి అందుబాటులో భూములను వివిధ పథకాల కింద 11 వందల ఎకరాలకు పరిమితం చేశారు. ఆ కేటాయింపులు జరిగినప్పుడు సదర్ ప్రక్రియ గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోయింది.

ప్రస్తుతం మళ్ళీ సర్కార్ 400 ఎకరాల భూమిని అప్పనంగా కాజేసి విశ్వవిద్యాలయం కు చెందకుండా చేస్తున్నట్లు సందర్భం.విద్యకు పెద్దపీట వేస్తున్నామంటూనే హెచ్ సి యూ భూములను బల వంతంగా భల ప్రయోగంతో పోలీస్ ల లాటి తో గుంజుకునే ప్రయత్నం చేయడం అంటే బడుగు బలహీన వర్గాల విద్యాభిలాషులకు విఘాతం కలిగించడమే ఔతుంది.

భూమి కోసం విద్యార్థులతో యుద్ధం చేస్తున్న ప్రభుత్వ తీరు గర్హనీయం.సర్కార్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్ విశ్వవిద్యాలయ పాలకమండలింవిద్యా పరిరక్షణ సమితి నాయకుల తో ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేసి నిజ నిజాలను అవసరాలను చర్చించి విద్యార్థులను మెప్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది గానీ...

విద్యార్థుల రేపటి అవసరాలకు అనుగుణంగా ఉండాల్సిన భూమిని దానినుండి విడదీసి వేరే అవసరాలకు కేటాయించడం అన్యాయమే .లక్షల ఎకరాల అటవీ,ప్రభుత్వ మిగులు భూమి ఉండగా ఒక విశ్వవిద్యాలయానికి చెందిన భూమినే కావాలని పట్టుబట్టడం వల్ల ఈ ప్రభుత్వం పాలకులు విద్యాభిమానులకు ప్రజలకి ఏం సందేశం ఇవ్వ దలచుకున్నారు ...సమస్యను శాంతి యుతంగా పరిష్కరించాలి గానీ యుద్ధవాతావరణం కల్పించి హింసాత్మకంగా మార్చి విద్యార్థుల జీవితాలను నాశనం చేయడం ఎంత మాత్రం పాలకులకు కరెక్ట్ కాదు అనేది చెప్పవచ్చు.

## శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై...

- ఇతర వర్గాలను కించపరిచే పాటలు, ప్రసంగాలు వద్దు
- వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

హైదరాబాద్ సిటీ: నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభా యాత్రను శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శ్రీరామ నవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివిధ శాఖల అధికారులతో సీతారాంబాగ్లోని ద్రౌపది గార్డెన్లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 20 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు.యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు.

పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందలు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

మంగళ్హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీప్లో ప్రయాణిస్తూ రూట్ను పరిశీలించారు. ఈసమన్వయ సమావేశంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్, డీసీపీలు, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ అండ్ బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, జలమండలి, ఆర్టీఏ, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు..

## సమగ్ర,సంతులిత , అభివృద్దే నా ధ్యేయం: పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

కొండాపూర్ డివిజన్ పరిధిలోని ఓయూ ప్రొఫెసర్స్ కాలనీ లో రూ. 60 లక్షల 70 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 60 లక్షల 70 వేల రూపాయల తో ఓయూ ప్రొఫెసర్స్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని. పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ గారు అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, కొండాపూర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.

శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు :

మంజూరైన అభివృధి పనుల వివరాలు

1.ఓ.యూ ప్రొఫెసర్స్ కాలనీ లో రూ.60 లక్షల 70 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీ సీ రోడ్ల నిర్మాణం పనులకు పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో మౌలిక వసతి సదుపాయాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



తాండూరు /నీలగిరి వార్త ప్రతినిధి :

వసతి గృహాల్లో నాణ్యమైన భోజనంతో పాటు మౌలిక వసతి సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తాండూరు మండల కేంద్రంలోని బీసీ, ఎస్సీ వసతి గృహాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభు త్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందజేయాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాల పరిసరాల పరిశుభ్రతతో పాటు టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. అతిథి గృహాల్లో ఏవైనా మరమ్మతులు ఉంటే చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా వంట గది, సామాగ్రి నిల్వ గదిని, టాయిలెట్లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు కావలసిన అవసరాలపై ఆరాతీస్తూ క్రీడా సామాగ్రిని సమకూరుస్తానని కలెక్టర్ తెలిపారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా తహసిల్దార్ తార సింగ్, ఎంపీడీఓ విశ్వ ప్రసాద్, ఎంపిఓ సుశీల్ కుమార్, వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీశైలం లు తదితరులు ఉన్నారు.

## జుంటుపల్లి జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు

-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





తాండూరు / నీలగిరివార్త ప్రతినిధి :

జుంటుపల్లి జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాలాల్ మండలం జుంటుపల్లి శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం, జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి, ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, నాయకులు అక్బర్ బాబా పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కోరే లలితా రమేష్ తండ్రి దశదినకర్మకు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు



కూకట్ పల్లి ఏప్రిల్ 4 నీలగిరి వార్త

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామ మాజీ సర్పంచ్ కోరే లలిత రమేష్ తండ్రి కోరే సాంబయ్య దశదిన కర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నదునూరి రఘు ఎమ్మార్పీఎస్ ఆత్మకూర్ మండల ఉపాధ్యక్షులు కలకోట్ల రాజేష్ ,స్వామి బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జిల్లపెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఎస్ హెచ్ ఎమ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తుప్పలి ఆనంద్ కుమార్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా కేంద్రంలోపి ఎస్ హెచ్ ఎం (ఎల్ ఎఫ్ ఎల్) జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

అధ్యక్షులు: రామాంజనేయులు ముఖ్య సలహాదారులు : వెంకటయ్య

అధ్యక్షులు: తుప్పలి ఆనంద్ కుమార్

ప్రధాన కార్యదర్శి: జనార్ధన్

మహిళా అధ్యక్షులు: లక్ష్మి

మహిళా కార్యదర్శి: లీలావతి

కోశాధికారి: మంజు శ్రీ



పై కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఈరోజు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాములు, శంకర్, ప్రవీణ్, బాబ్బై,రత్నం, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, చంద్రయ్య, ఉస్మాన్ అలీ, నర్సింలు, శివప్ప, అంజిలప్ప, మొదలగున వారు పాల్గొనడం జరిగింది.

## ఆహ్వాన పత్రిక అందజేత



ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఏప్రిల్ 4):

కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం అధికారి లావణ్య శుక్రవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి, ఈ నెల 6న, శ్రీరామనవమిని పురస్కరించుకుని హనుమాన్ ఆలయంలో జరిగే శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రిక ను అందజేశారు. ఆలయ మాజీ ధర్మకర్త మధుసాగర్, ఆలయ అధికారి వెంకటయ్య, అర్చకులు సంతోష్, ముత్యాల శర్మ, పవన్ పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు ప్రేరణగా - సాయి మెరిట్ హై స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు







**ముదిగొండ, నీలగిరి వార్త – ఏప్రిల్ 4:**
ముదిగొండ మండల పరిధిలోని కమలాపురంలో ఉన్న సాయి మెరిట్ హై స్కూల్‌లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల మేధస్సు, ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ కార్యక్రమం ఈసారి మరింత ఉత్సాహంగా సాగింది. కార్యక్రమానికి మెరిట్ విద్యాసంస్థల అధినేత కందుల శంకరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్య అనేది కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి మార్గం చూపుతుంది. విద్యార్థులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. వారిని నైతిక విలువలతో కూడిన నాయకులుగా తీర్చిదిద్దాలి," అని తెలిపారు. ప్రిన్సిపాల్ సూరంపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "ఈ విద్యా సంవత్సరం మా విద్యార్థులు అన్ని రంగాల్లో విశేషంగా ప్రదర్శన చూపారు. విద్యారంగంలో వారిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకం. అందరికీ మా కృతజ్ఞతలు," అన్నారు. వేదికపై విద్యార్థులు అందించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. నృత్యాలు, గీతాలు, నాటికలు వేదికను కళాకేంద్రంగా మార్చాయి. విద్యార్థుల ప్రతిభకు ప్రశంసల వర్షం కురిసింది. ఈ సందర్భంగా మెరిట్ విద్యాసంస్థల తరఫున విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసి గౌరవించారు. విద్యార్థుల ఆనందం, ఉత్సాహం చుట్టూ ఉన్నవారికీ ఆనందాన్ని పంచింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు పెద్ద ఎత్తున హాజరై ఈ వేడుకను మరింత జ్ఞాపకంగా మార్చారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, భవిష్యత్తు పట్ల ఆశాజనక దృక్పథాన్ని కలిగిస్తాయి. సాయి మెరిట్ హై స్కూల్ వేదికగా జరిగిన ఈ గ్రాడ్యుయేషన్ డే, విద్యార్థుల జీవితాలలో చిరస్మరణీయంగా నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు.

## శ్రీరామనవమి వేడుకల కరపత్రాల ఆవిష్కరణ

**స్వామివారి కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి**





**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**
వరంగల్ తూర్పు నియోజకవర్గం 42వ డివిజన్ రంగశాయిపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈనెల 6న (ఆదివారం) జరుగు శ్రీ సీతారామల కళ్యాణం (శ్రీరామ నవమి) వేడుకలకు సంబంధించిన కరపత్రాలను ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పూర్తి అయినట్లు తెలిపారు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా కూర్చోవడానికి చలువ పందిళ్లు, విద్యుత్తు, లైటింగ్, ఫ్యాన్లు, త్రాగునీరు మొదలగు ఏర్పాట్లన్ని పూర్తి అయ్యాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ జానకి రాముల కళ్యాణాన్ని కనులారా వీక్షించి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థలదాతలు ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నరసింహ శాస్త్రి, కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్, ఆలయ అర్చకులు శ్రీధరాచార్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, రామాలయ భజన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహన చోదకులకు

**ఆరుగురికి సామాజిక సేవ శిక్ష, 15 మందికి జరిమానా**

**వరంగల్ సిటీ నీలగిరి వార్త:**



వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీస్ ఆదేశాల మేరకు, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ వరంగల్ ట్రాఫిక్ గారి సూచనల మేరకు కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వ్యక్తులు పట్టుపడగా అందులో ఆరుగురు వ్యక్తులు మొతాదు కు మించి మద్యం సేవించిగా వారిని గౌరవ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా, ఆరుగురు కి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప. 1) తురాయి బాలు, 2) మ్యాక రాజు, 3)కుంచం జంపన్న, 4)చామళ్ళ రవీందర్, 5)నక్క చంద్రశేఖర్, 6)ఎకరా మూతల్లయ్య లకు రెండు రోజుల జైలు శిక్ష విధించగా వారిని పరకాల సబ్ జైలుకు పంపనైనది. కోర్టు వారితో పాటు మరో 15 మందికి 23,200 /- రూపాయల జరిమానా విధించనట్లు పి.నాగబాబు సిఐ పి.యస్ కాజిపేట ట్రాఫిక్ తెలిపారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రశ్నిస్తున్న తెలంగాణ రైతు

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
రైతు సమస్యల పరిష్కారానికై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు హనుమకొండ ఏకశిలా పార్కు ఎదురుగా రైతు సత్యాగ్రహ దీక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, విశిష్ట అతిథిగా కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి గార్లు హాజరైనారు. అనంతరం గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరికీ రుణ మాఫీ పూర్తి స్థాయిలో చెల్లించాలని, తెలంగాణలో ఫసల్ బీమా యోజన అమలు చేయాలని, రైతు భరోసా రైతులందరికీ చెల్లించాలని, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని, ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లేషన్ పేరుతో అనేక హామీలు వాగ్దానాలు చేసిందని, ఎన్నికల ముందు కోతలు కోసిన రేవంత్ రెడ్డి ఎన్నికల తర్వాత ఎగవేతలను నమ్ముకుని కుంటి సాకులతో రైతులకు ఇచ్చిన అన్ని హామీల్లో వాగ్దానాల్లో కోతలు పెడుతూ రైతన్న గోసపెడుతుందని మండిపడ్డారు. గత కెసిఆర్ ప్రభుత్వం రైతంగానే మోసం చేసినట్టే నేడు అంతకంటే దారుణంగా కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకుంటే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మందికి కూడా రుణమాఫీ చేయలేదని 70 శాతం మందికి కొట్టారని మండిపడ్డారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఎంత మంది రైతులకు రుణ మాఫీ జరిగిందో తెలియజేయాలని ఈ విషయంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ రైతు భరోసా విషయంలో కూడా రైతంగానే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందన్నారు ఎన్నికల ముందు 15000 ఇస్తామని అధికారంలోకి వచ్చాక 12000 ఇస్తామంటూ మాట మార్చిందన్నారు. రైతు కూలీలకు 12 వేల ఆర్థిక సహాయం ఎంతమందికి అందించారని ప్రశ్నించారు.? 14 పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొని నేడు కేవలం ఒక సన్నవల్లకి బోనస్ ఇస్తామని దుయ్యబట్టారు. ఎండలు మండిపోతుండడంతో పంటలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన కింద రైతులకు నెల నెలా 3000 రూపాయల పెన్షన్. కిసాన్ క్రెడిట్ కార్డులు, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించటానికి ప్రధానమంత్రి కృషి వికాస్ యోజన. సాయిల్ హెల్త్ కార్డులు, సూక్ష్మ వ్యవసాయాన్ని ప్రోత్సహించటానికి ప్రధానమంత్రి కృషి చేశారు. సోలార్ మోటర్ల కోసం ప్రధానమంత్రి కుసుమ్ పథకం. జాతీయ వ్యవసాయ %వ%-మార్కెట్లు. కిసాన్ రైలు, పశుగణాభివృద్ధి రంగంలో సంస్కరణలు. వ్యవసాయ గోడౌన్లు, రైతులకు ఋణాలు, కోఆపరేటివ్ సొసైటీలు. మరీ ముఖ్యంగా వ్యవసాయ చట్టాల ప్రాధాన్యతను, కనీస మద్దతు ధరల పెరుగుదలను గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, బిజెపి హనుమకొండ పూర్వ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిశిదర్ రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, జనగాం జిల్లా అధ్యక్షులు సౌడా రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కూసుమ సతీష్, రత్నం సతీష్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి, వరంగల్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కిసాన్ మోర్చా నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ఆరవ రోజు లక్ష గులాబీలతో లక్ష పుష్పార్చన

**పుష్పార్చనలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవములు ఆరవ రోజుకు వేరుకున్నాయి. ఆరవ శుక్రవారం భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జపహోరీమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష గులాబీ పూలతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. ఈ రోజు శుక్రవారం కూడా కావడంతో భక్తులు అమ్మవారి దర్శినానికి పోటెత్తారు. శుక్రవారం లక్షపుష్పార్చన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బెంగుళూరు నుండి ప్రత్యేకంగా గులాబీ పూలను తెప్పించి అమ్మవారికి లక్షపుష్పార్చన నిర్వహింపజేశారు. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏ రాజేందర్ రెడ్డి వెంట కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈ. ఓ శ శేషుభారతి, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. గులాబీ పూలకు ప్రత్యేక పూజలు నిర్వహింజేసి అనంతరం బుట్టలలో అమ్మవారికి ప్రముఖులు సమర్పించగా అర్చకులు పుష్పార్చన నిర్వహించారు. అనంతరం ప్రముఖులకు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

## ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ నాయకులను శాలువాతో సత్కరించిన

**విశ్వబ్రాహ్మణ సంఘం విశ్వకర్మ సంఘీవులు మాటూరి రమేష్**




**హనుమకొండ నీలగిరి వార్త.**
ఆరేపల్లి గ్రామ విలేజ్ ప్రెసిడెంట్ సుదర్శన్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామం నుండి , గుంటూరుపల్లి ఆరెపల్లి గ్రామాలలో జైబాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండల కాంగ్రెస్ నాయకులకు మండలంలోని అన్ని గ్రామాల నాయకులకు మహిళ నాయకురాలకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మాటూరి రమేష్ విశ్వబ్రాహ్మణ సంఘం విశ్వకర్మ కాంగ్రెస్ నాయకులు మాటూరు రమేష్ మండల నాయకులకు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ ఫలాలతో ముందుకు దూసుకు వెళ్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆరేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మాటూరి సుదర్శన్. ఆధ్వర్యంలో మాటూరి రమేష్ ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి. గాజీ అధ్యక్షులు సుకిన సంతాజి. టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి. వారికి జై బాపు జై భీమ్ జై సంవిధాన్. ఇంచార్జ్ కృష్ణారెడ్డికి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాటూరి రమేష్ ని శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఇంచార్జ్ కృష్ణారెడ్డి నాయకులకు కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమ కేసులను ఎత్తివేయాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త :**
ఈరోజు భద్రాచలం పట్టణంలోని కుంజా ధర్మా ఇంటి వద్ద జరిగిన ప్రెస్ మీట్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటాపురం బీజేపీ మండల అధ్యక్షులు రాజశేఖర్ పై నాటకీయంగా జరిగిన కుట్ర పరిణామాలు, కేసు నమోదు సంఘటనలను తీవ్రంగా ఖండించారు. అలాగే బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఆదివాసీ నాయకులు కుంజా ధర్మా మాట్లాడుతూ ఈ నెల 30న వెంకటాపురం మండలం, చిరుతపల్లి గ్రామంలో రైతుల ఆత్మహత్యలతో మొదలయిన, నకిలీ విత్తనాలకు వ్యతిరేఖంగా జరుగుతున్న పోరాటాన్ని ప్రక్కదారి పట్టించేలా, ఆ పోరాటాన్ని ముందుండి నడిపిస్తున్న మా బీజేపీ నాయకుని మీద అవినీతి కాంగ్రెస్ నాయకుల అండతో, పోలీసులు కనీస విచారణ జరపకుండా, అక్రమంగా ఫోక్సో చట్టం కేసు నమోదు చేసి పోరాటాన్ని అణగ తొక్కే ప్రయత్నాలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన తెలిపారు.
ఈ సందర్భంగా ఆదివాసీ రైతుల ఆత్మహత్యల సంఘటనపై విచారణకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ విచ్చేస్తున్న సందర్భంగా ముందే సదరు నాయకులు పోరాటాన్ని నీరు కార్చి, నకిలీ విత్తనాలను అమ్మే వ్యాపారులను కాపాడే ప్రయత్నం




చేస్తున్నారని విమర్శించారు. కావునా జరిగిన సంఘటనపై పోలీసులు మరియు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, రాజశేఖర్‌పై అక్రమం గా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, రైతు లకు ఎక్స్-గ్రేషియా చెల్లించాలని, నాసి రకం విత్తనాలను అమ్మే వ్యాపారులపై, కంపెనీలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాలు నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడద వోలు నాగబాబు, మం డల అధ్యక్షులు ము త్యాల శ్రీనివాస్ మరి యు బీజేపీ నాయకులు కన్నెధార వరప్రసాద్, ములిశెట్టి రామ్మోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, అల్లాడి వెంకటేశ్వర్లు, పిసి కేశవ్, శ్రీనివాస్ గౌడ్, కె ముక్తేశ్వరరావు, నిఖిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీల దీక్షకు సంఘీభావం తెలిపిన ఎంపీ రవిచంద్ర, కేఆర్ సురేష్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుండడం తీవ్ర విచారకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రలు అన్నారు. చట్టసభలలో ఓబీసీలకు రిజర్వేషన్స్ కల్పిస్తూ, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలంటూ హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, రాష్ట్ర శాఖ అధ్యక్షులు పర్వతం సతీష్, ఓబీసీ స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ జక్కని సంజయ్ తదితరులు ఆమరణ దీక్ష చేపట్టారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రాంగణంలో ఈనెల ఒకటవ తేదీ నుంచి కొనసాగుతున్న ఈ దీక్షా శిబిరాన్ని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు శుక్రవారం మధ్యాహ్నం సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓబీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి నివేదించడాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ సందర్భంలో ఖాళీగా ఉన్న ఆరింటిలో




నాలుగు పదవులను బీసీలకే ఇవ్వాలని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు కాంగ్రెస్ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో 42%రిజర్వేషన్స్ అమలునకు కేంద్రంపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడితే తమ పార్టీ బీఆర్ఎస్ రాజ్యసభలో సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు హామీనిచ్చారు. ఈ దీక్షలో విప్లవ సామాజికవేత్త భండారి గంగాధర్, అంబేద్కర్ అజాదీ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి, సామాజిక విప్లవనేత గడ్డం మోహన్ రెడ్డి, రజక రిజర్వేషన్స్ పోరాట సమితి అధ్యక్షుడు కాపర్తి కుమార్ గార్గే, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ, ఓబీసీ ఆజాదీకి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్**



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**
తూర్పు కోట తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అన్నారు. ఈ సందర్భంగా తూర్పు కోట కొత్తగడ్డ వాసి నలివెల రోజా శివ ల కూతురు అనారోగ్యం వల్ల ఆపరేషన్ చేస్తే అందుకు ప్రభుత్వం నుండీ సిఎం రిలీఫ్ ఫండ్ 17,500/- రూపాయల చెక్ ను స్థానిక కార్పొరేటర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వారి ఇంటికి వెళ్లి చెక్కు అందించడం జరిగింది . ఈ సందర్భంగా కార్పొరేటర్ సువర్ణ సురేష్ మాట్లాడుతూ పేదవారికి కూడా కోర్పొరేట్ వైద్యం అందించేందుకు వారి వైద్య కర్చులకు అనుగుణంగా ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ తో పేదలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య, నాయకులు బెడదా వీరన్న, అర్షం రాంబాబు, బంగారి శ్రీనివాస్, రఘు, మధు,లతో పాటు శివ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వరంగల్ ప్రసిద్ధ గోవిందరాజుల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**
వరంగల్ ప్రసిద్ధిగాంచిన శ్రీ గోవిందరాజుల స్వామి దేవస్థానంలో ఈనెల 5వ తేదీ నుండి 26వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవల పోస్టర్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్ స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ కాంగ్రెస్ నాయకులు చింతాకుల సునీల్ భాష పాక సదానందం కొమ్ము రాజకుమార్ ఇప్ప ఆదినారాయణ ఇనుగాల శరత్ ఎర్రం కమల్ పొలెపాక యాకూబ్ గోవిందరాజ స్వామి ఈవో మిట్టపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారి పెల్లి సంజీవరావు, గూడ శారద, గుల్లపల్లి రామకృష్ణ, సర్దార్ జస్వీర్ సింగ్ దౌడు, నాగరాజ్, గూడ రమ్య, శ్రీదేవి, గీతాశ్రీ ఆలయ అర్చకులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ మీసాల ప్రకాష్ చింతాకుల అనిల్ లు మాట్లాడుతూ కొండా దంపతుల ఆదేశానుసారం కొండా దంపతుల నాయకత్వంలో గోవిందరాజు స్వామి వేడుకలు రథోత్సవం రంగ రంగ వైభవంగా జరిపిస్తున్నట్లు తెలిపారు. చారిత్రాత్మక గోవిందరాజుల స్వామి గుడి కి ఎంతో గొప్ప చరిత్ర ఉందని రాష్ట్ర మంత్రి కొండ సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు నాయకత్వంలో గోవిందరాజుల స్వామి ఆలయ అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

## కరకట్ట పనులు ఎందుకు ఆగాయో మంత్రి సమాధానం చెప్పాలి

**సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ**

**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**
భద్రాచలం పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నానని చెబుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సుభాష్ నగర్ కాలనీ వైపు కరకట్ట పనులు ఎందుకు ఆగాయో సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈరోజు భద్రాచలం పర్యటనలో భాగంగా పనులను పరిశీలించి అధికారులను కరకట్ట నిర్మాణం పనులు ఆలస్యం పై ఆరా తీసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కరకట్ట నిర్మాణానికి కావలసిన నిధులు ఎందుకు మంజూరు చేయట్లేదో సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రశ్నించారు. కరకట్ట నిర్మాణం పనులు ఆగటానికి ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం ఒక కారణమైతే కాంట్రాక్టర్ కు బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేశారని ఆ విషయం తెలియదా అని ఆయన అన్నారు. ఇప్పటికైనా కరకట్ట నిర్మాణానికి కావలసిన నిధులను సత్వరమే మంజూరు చేసి కరకట్ట పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మే నెల చివరి నాటికి కరకట్ట పనులు పూర్తి కాకపోతే జూన్లో వచ్చే వర్షాలు, వరదలకు భద్రాచలం పట్టణం ముంపుకు గురవుతుందని ఉందని, తక్షణమే కరకట్ట నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.